జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం






ప్రజాజ్యోతి మహబూబ్‌నగర్ | మంగళవారం 2 డిసెంబర్ 2025 | పేజీలు:4


## సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్

6 లో





# వడ్డించే వాడినే నేను.. ఎన్ని నిధులైనా ఇస్తా

- పదేళ్ళలో వందేళ్ల కు సరిపడా అభివృద్ధి చేసుకుందాం
- ఉమ్మడి రాష్ట్రంలో,తెలంగాణ వచ్చాక పాలమూరును పట్టించుకున్న సీఎంలు లేరు
- సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా మార్చాం
- పాలమూరులో పసిడి పంటలు పండాలి

మక్తల్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):**

ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు జిల్లాను పట్టించుకున్న ముఖ్యమంత్రులు ఎవరూ లేరని, కానీ 2023 డిసెంబరు 7 అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వంలో పాలమూరు జిల్లా ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి ఉమ్మడి జిల్లా నుంచి 12 మంది ఎమ్మెల్యేల బలగంతో పంపిస్తే తాను తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిని అయ్యానని, వచ్చే పదేళ్లలో వందేళ్ల కు సరిపడా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం అని ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. వడ్డించే వాడినే నేను జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకోవడానికి ఎన్ని నిధులైనా ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల తొలి సభ మక్తల్ పట్టణంలో

మిగతా 2 లో..

## ఎయిడ్స్ నివారణకై జాగ్రత్తలు ముఖ్యం

- ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం
- జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలో అవగాహన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు కలిసి ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. ఎయిడ్స్ నియంత్రణలో సమాజం ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని, యువతలో అవగాహన

మిగతా 6 లో..




### రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

# పకడ్బందీగా జరగాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని సూచించారు. సోమవారం హైదరాబాదు నుండి

మిగతా 6 లో..



# వడ్డించే వాడినే నేను..
# ఎన్ని నిధులైనా ఇస్తా



ఏర్పాటు చేయగా ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు సభా వేదిక పక్కన హెలిప్యాడ్ నుంచి రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ తో కలసి నేరుగా మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి మళ్లీ సభా వేదిక వద్దకు చేరుకుని రూ. 1038 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజా విజయోత్సవాల సభలో సీఎం ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచిన సందర్భంగా రాష్ట్రంలో ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని క్యాబినెట్ లో నిర్ణయం తీసుకున్న తర్వాత విజయోత్సవాల తొలి సభను వెనక బడిన మక్తల్ లో ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీహరి కోరడం.. ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని అడిగారు. అందుకే ఇక్కడి నుంచే విజయోత్సవాల సభను మొట్టమొదటగా ఇక్కడ జరుపుకోవడం జరిగింది. నాకు చాలా సంతోషంగా ఉంది. కౌన్ పూచేగా మక్తల్ అనేది కాకుండా సబ్ కుచ్ పూచేగా, సబ్ కుచ్ ఆయేగా మక్తల్ అని సీఎం వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో మన జిల్లాకు చెందిన బూర్గుల రామకృష్ణ సీఎం అయ్యారని, మళ్ళీ 75 ఏళ్ల తర్వాత మీ ఆశీర్వాదంతో పాలమూరు బిడ్డ సీఎం అయ్యారు. అప్పట్లో మన జిల్లా నుంచి మంత్రులు ఎన్నికైనా... ఆనాటి సీఎం చెప్పు చేతల్లో ఉన్నారు. కానీ పాలమూరు ప్రజలు చైతన్యవంతులై ఉమ్మడి జిల్లా నుంచి 12 మంది ఎమ్మెల్యేల ను గెలిపిస్తే మీ రైతు బిడ్డ సీఎం అయ్యాడు. జెడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ నుంచి ఇపుడు సీఎం గా నిలబడ్డాడు. పాలమూరు ప్రేమిస్తే ప్రాణం ఇస్తుంది. మోసం చేస్తే పాతాళానికి తొక్కుతుంది. 2009 లో వలస వచ్చి ఎంపీగా పోటీ చేస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, జిల్లా ప్రాజెక్టుల పూర్తి కోసం, లక్షలాది ఎకరాలకు నీళ్లు వస్తాయనే ఆశతో, పాలమూరు లో ఊరు లేకున్నా... పార్లమెంటులో నోరు లేకున్నా..ఆయనను జిల్లా ప్రజలు ఆశీర్వదించారు. తరువాత సీఎం అయ్యాకా జిల్లా ప్రాజెక్టులను పట్టించుకోలేదని మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మన బిడ్డ పెత్తనం ఉండాలని జిల్లా ప్రజలు ఆశీర్వదించి నన్ను సీఎం ను చేశారు. ఇప్పుడు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు చేసుకుంటున్నా%శీ%. 2014లో తెచ్చిన జీవో 69 ను మంజూరు చేయిస్తే గత ప్రభుత్వం తొక్కి పెట్టింది. చివరకు ఆ ప్రాజెక్టు సాధన సమితి ఏర్పాటు చేసి గొంతెత్తి నినదించింది. ఇప్పుడు తాము ఆ ప్రాజెక్టు ను ప్రారంభించు కుంటుంటే కోర్టులో కేసులు వేసి అడ్డుపడుతున్నారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సేకరణలో ఎకరాకు 14 లక్షలు సరిపోవడం లేదని మంత్రి శ్రీహరి వచ్చి అడిగి ఎకరాకు 18 లక్షలు ఆశిస్తున్నారని చెబితే తాను ఎకరాకు 20 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నానని క్యాబినెట్ ఆమోదం పొందింది అని సీఎం తెలిపారు. ఇప్పుడు 96 శాతం రైతులు ఒప్పుకుని భూములు ఇస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షా 15 వేల ఎకరాలకు నికర జలాలను వాడుకునే అవకాశం ఉందని, నా జీవితంలో మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభం కావడం గొప్ప సంతోషం అన్నారు. 2014 లో వచ్చిన 69 జీవోను 2024 వరకు తొక్కి వేయ బడింది అన్నారు. రెండేళ్ల లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయక పోతే వీపు విమానం మోత అవుతుందని దండు,గుంపులు కట్టి పనులు చేయించుకోవాలన్నారు. వడ్డించేది నేనే... ఈ ప్రాంతాన్ని పాడి పంటలతో నింపి దేశానికి ఆదర్శంగా తయారు చేయాలి. ఇరిగేషన్ ఒకటే కాదు ఎడ్యుకేషన్ కూడా ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రతి పేదవాడి బిడ్డకు విద్యను అందించాలని ప్రతీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేసి, ఒక్కో స్కూల్ కు రూ. 200 కోట్లు కేటాయించడం జరిగింది. 14 నియోజకవర్గాలకు ఆ స్కూల్స్ ఇచ్చాం. ఇద్దరు ఎమ్మెల్యేలు వేరే పార్టీ వారైనా వాళ్లు మన జిల్లా వాళ్లే నని, ఎవరు ఎమ్మెల్యే అయినా బేధం చూపలేదు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే అడిగిన ఐ ఐ టీ నీ ఇచ్చాం. పాలమూరు యూనివర్సిటీలో కావలసిన కోర్సులు, కాలేజీలను మంజూరు చేసుకున్నాం. ఇరిగేషన్, ఎడ్యుకేషన్ కు ప్రాధాన్యత ఇచ్చి జిల్లాను రాష్ట్రం, దేశానికి ఆదర్శంగా నిలుపుతాం. మహిళలకు ఫ్రీ బస్, నా మనవడి ఇంట్లో తినే సన్న బియ్యం మే రాష్ట్రంలో మా అక్కల పిల్లలు తినాలని అందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. పక్కన ఉన్న నారాయణ పేట మహిళలు పెట్రోలు బంకు



పెట్టుకుంటామని ఇచ్చాం. మహిళలు అదానీ అంబానీ తో పోటీ పడేలా సోలార్ విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇంతే కాదు పదేళ్లు అధికారంలో ఉంటే అన్ని చేసుకోవచ్చు. 35 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పంచాయతీ తెంచాము. వందేళ్ల నుంచి కానీ బీసీ కుల గణన చేశాం. రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇస్తున్నాం. మీ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి పెద్దకొడుకుగా గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని నడిపిస్తున్నాడు. పాలమూరు జిల్లాకు వేల కోట్ల నిధులు ఇస్తున్నాడు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మంచి వాళ్ళను ఎన్నుకోవాలి. ఎమ్మెల్యే, మంత్రుల వద్దకు వెళ్లి అభివృద్ధి పనులు మంజూరు చేసుకునే నాయకులను సర్పంచులుగా గెలిపించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ 70 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం రెండేళ్లలోనే జరుగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి సహకారంతో నియోజక వర్గం అభివృద్ధికి అడుగులు వేస్తోందని ఇంత తక్కువ సమయంలో ఇంత పెద్ద నిధులతో అభివృద్ధి చేస్తానని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ కావడం మన ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కారణమని అన్నారు. ఏది అడిగినా కాదనకుండా అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నారని అన్నారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పూర్తి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. 5000కోట్లతో మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు కొనసాగుతున్నాయని ఈ పథకం పూర్తి అయితే మక్తల్ నారాయణ పేట కొడంగల్ నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయని అన్నారు. నీళ్లు లేని దుస్థితిలో ఉన్న ఈ ప్రాంతం రేవంత్ రెడ్డి కృషి వల్ల సస్యశామలం అవుతోందని సాగు నీటి వసతి లేక బొంబాయి వంటి ప్రాంతాలకు వలస వెళ్లే వారమని అన్నారు.రాష్ట్రం ఆర్థికంగా అదోగతిలో ఉన్నా కూడా 5000 కోట్లతో కొడంగల్ ఎత్తిపోతల చేపడుతున్నామన్నారు. ఏ ప్రాజెక్టు కింద కూడా రైతులను ఆదుకున్న పరిస్థితి ఎన్నడూ లేదన్నారు. మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 14 లక్షల పరిహారం అందించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు . అయితే ఓ రైతుబిడ్డగా ఈ ప్రాంతా రైతుల పరిస్థితిని ఆలోచించి రైతుబిడ్డనైనా మన పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి వద్ద సమస్యను వివరించానని అన్నారు .ఏ మాత్రం ఆలోచించకుండా రైతులతో మాట్లాడి అందరిని భూములు ఇచ్చేందుకు ఒప్పించి అంగీర పత్రలు తీసుకురా ఎంత కావాలంటే అంత ఇద్దామని ముఖ్యమంత్రి చెప్పారని అన్నారు. 19 లక్షలు పరిహారం అందించాలని కోరగా పెద్ద మనసుతో ముఖ్యమంత్రి 20 లక్షల పరిహారం ఇచ్చేందుకు అంగీకరించారని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా మూడు నియోజకవర్గాలలో 1,25,000 ఎకరాలు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఫాస్ట్ పాఠశాలను ముఖ్యమంత్రి మంజూరు చేశారని ఈరోజు పాఠశాలకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా 10 సంవత్సరాలుగా నియోజకవర్గ కేంద్రం మక్తల్ నుండి జిల్లా కేంద్రం నారాయణ పేటకు వెళ్లాలంటే అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్డు బాగు కోసం ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించానని అన్నారు. మక్తల్ నుండి నారాయణ పేట వరకు 180 గుంతలు ఉండి ప్రయాణం నరకప్రాయంగా ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 210 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డుకు నిధులు మంజూరు చేశారని నేడు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు నాలుగు లైన్ల రోడ్డు పూర్తయితే 20 నిమిషాల్లో నారాయణ పేటకు చేరుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా బంధాలకోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని పలు రోడ్ల పనులను చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు .గతంలో మా అభ్యర్థిని గెలిపించమని అన్నవారే తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. కానీ గత ఎన్నికల సందర్భంగా మా శ్రీహరిని గెలిపించండి 1000 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటిచ్చారు ఆ మిట మేరకు ఈరోజు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటున్నామన్నారు. నియోజకవర్గ వెనుకబాటుతనానికి గత పాలకుల నిర్లక్ష్యమే



కారణమని అన్నారు .కానీ నేడు నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను ఏది అడిగినా కాదనకుండా ముఖ్యమంత్రి అందిస్తున్నారని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున నిదులేస్తున్న ముఖ్యమంత్రి కే కృతజ్ఞత పూర్వకంగా నియోజకవర్గ ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .అసెంబ్లీ ఎన్నికల్లో ఆలోచించి ఏ విధంగానైతే తీర్పునిచ్చారో స్థానిక సంస్థల ఎన్నికల్లోను ప్రజలు ఏ నిర్ణయం తీసుకుంటారో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు.



జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ఆడబిడ్డ విద్యావంతురాలు అయితే కుటుంబం బాగుపడుతుంది అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. మహిళలకు 1000 బస్సులు, జిల్లాలో పెట్రోల్ బంకులు, మహిళలకు ప్రత్యేకంగా వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు. రెండేళ్లలో 13 కోట్ల వడ్డీ చెల్లించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం దేనని అన్నారు. నైపుణ్యంతో కూడిన విద్యను అందించడం మా లక్ష్యం ఆహార భద్రత న్యూట్రిషన్ కలిగిన భోజనం విద్యార్థులకు అందిస్తున్నామని అన్నారు. 2034 నాటికి తెలంగాణ ఏ విధంగా అభివృద్ధి చెందాలో అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. ట్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డు 70 కిలోమీటర్ల పరిధిలో పరిశ్రమల స్థాపనతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఇన్ని కోణాల్లో ఆలోచించే నాయకున్ని నా రాజకీయ జీవితంలో చూడలేదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని దృష్టిలో ఉంచుకుని వ్యాక్యానించారు. 2047 నాటికి తెలంగాణ ఏ స్థాయిలో ఉండాలి అన్న లక్ష్యంతో సీఎం ముందుకు సాగుతున్నారని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.



మంత్రి జూపల్లి కృష్ణా రావు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రం వచ్చిన సమయంలో ధనిక రాష్ట్రం నేడు 8 లక్షల కోట్ల అప్పు మిగిల్చిపోయారని గత పాలకులపై ధ్వజమెత్తారు. అభివృద్ధిని విస్మరించి సొంత ప్రయోజనాల కోసం 10 ఏళ్ళు టిఆర్ఎస్ నాయకులు పనిచేశారని అన్నారు .ప్రజా పాలన మొదలయ్యాక బిఆర్ఎస్ నాయకులు ఎప్పుడు మాట్లాడిన జూబ్లీహిల్స్ ఎన్నిక రేవంత్ రెడ్డి పరిపాలనకు రెఫరెండం అని కెటిఆర్,హరీష్ రావు పేర్కొన్నారని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు అనంతరం మీ మొఖం ఎక్కడ పెట్టుకుంటారని అన్నారు. 100 శాతం ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. ఇందిరా గాంధీ నుండి ఈనాటి వరకు ప్రజలకు మేలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి జూపల్లి కోరారు. మంత్రి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ

122 కోట్లతో జూరాల నుండి కొత్తపల్లికి బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. మక్తల్ నుండి నారాయణ పేటకు రవాణా సదుపాయం కోసం ఆర్ అండ్ బి శాఖ ద్వారా 200 కోట్ల రూపాయలతో నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణానికి ఈరోజు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. 20వేల కోట్లతో మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు రోడ్డు రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతోందని అన్నారు. 11392 కోట్లతో టెండర్లు వేయడం జరిగిందన్నారు. పదేళ్లలో పేదలకు ఇండ్లు రాలేదు నేడు నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గత పాలకులు అప్పుతో తమకు పాలన అప్పగించారు అన్నారు. రెండేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని మరో మూడేలే కాదు మరో ఐదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. పాలబురు బిడ్డ రేవంత్ ముఖ్యమంత్రి కావడం వల్ల హైదరాబాద్ తర్వాత పాలమూరు నల్లగొండ అదే స్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానిక ఎన్నికల్లో 90 శాతం సర్పంచులను కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారిని గెలిపించాలని మంత్రి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కార్పొరేషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ ,మెగా రెడ్డి, రాజేష్ రెడ్డి, నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి, గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి, జి. రవికుమార్ యాదవ్, గడ్డంపల్లి హనుమంతు ,జి . లక్ష్మారెడ్డి ,బి. గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికల వేళ సోషల్ మీడియాపై పోలీసుల కన్ను

**వివాదాస్పద పోస్టులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు కఠిన చర్యలు౹ జడ్చర్ల రూరల్ సీఐ**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో అనవసరమైన విమర్శలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, మతపరమైన పోస్టుల విషయంలో పోలీసులు కఠిన నిఘా ఏర్పాటు చేసినట్లు జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ హెచ్చరించారు.

ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు మరియు వారి అనుచరులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేయకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్‌లు, ఫేస్‌బుక్, యూట్యూబ్ మరియు ఇతర ప్లాట్‌ఫార్మ్‌లలో దేవాలయాలు, మసీదులు, చర్చి పేరుతో సమావేశాలు, ప్రచారాలు లేదా ద్వేషపూరిత పోస్టులు పెడితే అట్టి వ్యక్తులతో పాటు గ్రూప్ అడ్మిన్‌లపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడడం తమ బాధ్యతగా పేర్కొంటూ, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఉద్రిక్తతలకు దారితీసేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

“సోషల్ మీడియాలో బాధ్యతతో వ్యవహరించాలి” అని ప్రజలకు, రాజకీయ నాయకులకు ఆయన సూచించారు.



# ‘అడ్డంకులను అధిగమిద్దాం ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చుద్దాం’

# నినాదంతో అవగాహన కార్యక్రమాలు







**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని, సోమవారం మహబూబ్‌నగర్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. “అడ్డంకులను అధిగమిద్దాం ఎ ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చుద్దాం” అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాలమూరు విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు హెచ్ఐవి%-%ఎయిడ్స్‌పై చైతన్య కలిగించే కళాజాత ప్రదర్శన నిర్వహించగా, పాల్గొన్నవారు దీన్ని వీక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డి. ఇందిర మాట్లాడుతూ, ఎయిడ్స్ బాధితుల పట్ల సమాన భావం, గౌరవంతో వ్యవహరించాలని, రోగుల పట్ల వివక్ష ఉండకూడదని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. కృష్ణ మాట్లాడుతూ, గతంలో జిల్లా హెచ్ఐవి పాజిటివిటీ రేటు 2.60% ఉండగా, ప్రస్తుతం అవగాహన కార్యక్రమాలు, చికిత్సా సదుపాయాలు, గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక పర్యవేక్షణ కారణంగా ఈ రేటు 0.1%కి తగ్గడం గర్వకారణమన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రంగా ఆజ్మీర్ మాట్లాడుతూ, అవివేకపూర్వక సంబంధాలు, జాగ్రత్తల లోపం, అపోహాలు హెచ్ఐవికి ప్రధాన కారణాలు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్షిత జీవన శైలిని అవలంబించాలని సూచించారు. జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా. మల్లికార్జున మాట్లాడుతూ, హెచ్ఐవి బాధితులు తప్పనిసరిగా టిబి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ పాలమూరు యూనివర్సిటీ సమన్వయకర్తలు మాట్లాడుతూ, విద్యార్థుల ద్వారా గ్రామాలలో రెడ్ రిబ్బన్ క్లబ్‌లతో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి సుధాకర్ మాట్లాడుతూ, 2030 నాటికి మహబూబ్‌నగర్‌ను హెచ్ఐవి%-%ఎయిడ్స్ రహిత జిల్లాగా ప్రకటించాలన్న లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మరింత సమాచారం కోసం 1097 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమం ముగింపులో హెచ్ఐవి సేవల్లో కృషి చేసిన ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలకు ప్రశంసా పత్రాలు, మొమెంటోలు అందజేశారు. అనంతరం పాల్గొన్నవారందరూ ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు.

# నారాయణపేట భూ వివాదం

# అక్రమ కబ్జాదారుల దౌర్జన్యం

**- బాధితులకు న్యాయం కరువు**

**-పల్లబుజుర్గ్ గ్రామ భూమిపై కబ్జాదారుల ఆక్రమణ**

**సర్వే చేయకుండా అడ్డుకుంటున్న మాఫియా**

**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా, పల్లబుజుర్గ్ గ్రామంలోని రూ. కోట్ల విలువైన 12 ఎకరాల వ్యవసాయ భూమిపై కబ్జాదారులు అక్రమంగా నిర్మాణాలు చేపట్టి దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. ఈ భూమికి చట్టబద్ధమైన హక్కుదారులు అయిన గడ్డం చకలి లక్ష్మప్ప, గడ్డం బాలు, గడ్డం శేషప్ప, గడ్డం శైలు తరపున చేసిన ఫిర్యాదులు ఉన్నతాధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నా, ఎటువంటి చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. భూమి హక్కులు %ఒ% కబ్జా వివరాలు

బాధితులైన గడ్డం కుటుంబ సభ్యుల పేరు మీద సర్వే నంబర్లు 114, 115, 118, 119, 120, 121లలో మొత్తం 12 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు, దీనికి సంబంధించిన అడంగళ్లు, పహానీలు, పట్టా పాస్‌పుస్తకాలు వారి పేర్ల మీదే ఉన్నట్లు ఆధారాలు సమర్పించారు.

**అక్రమ ఆక్రమణదారులు:**

న్యాయవాది సత్తి యాదవ్ నేతృత్వంలో మొత్తం 13 మంది (లక్ష్మణ్ ఎక్బోటే, నాగభూషణం, జారంగ్ జనార్థన్, నాగరాజు, ఎండి. మాసూమ్, లాయక్, సంతోష్ కుమార్, దయానంద్, జారంగ్ జయశ్రీ, అరుణమ్మ, ఘనశ్యామ్ సరోజ) ఈ భూమిని ఆక్రమించి ప్లాట్లు వేసి అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. వీడియోలో, సర్వే నంబర్ 119లో ఆన్‌లైన్‌లో తమ బ్రదర్స్ పేర్ల మీద ఉన్న భూమిని కూడా కబ్జా చేసి అమ్మకాలు చేస్తున్నారని బాధితుల్లో ఒకరు పేర్కొన్నారు. అలాగే, సర్వే నంబర్ 120లోని తమ తాతల పేరు మీద ఉన్న భూమి ధరణిలో ఎక్కకపోయినా, దానిని కూడా రామకృష్ణ గౌడ్, సత్తి యాదవ్ కబ్జా చేసి అధికారులను మ్యానేజ్ చేస్తున్నట్లు ఆరోపించారు.

**అధికారులపై ఒత్తిడి, సర్వేకు అడ్డంకులు**

బాధితులు పోలీస్, రెవెన్యూ విభాగాలకు ఫిర్యాదు చేసినా చర్యలు లేకపోవడంతో, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారికి న్యాయపరంగా ఫిర్యాదు చేశారు.

కలెక్టర్ ఆదేశాలు: కలెక్టర్ ఆదేశాల మేరకు ఏడీ (%ూణ%) రామానుజం గారికి భూమిని ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్వే చేయాలని ఆదేశాలు వెళ్లాయి.

సర్వే అడ్డుకట్ట: ఏడీ రామానుజం గారు సర్వే కోసం మూడుసార్లు తేదీలను ప్రకటించినప్పటికీ, కబ్జాదారులు అక్రమంగా ఆన్‌లైన్ చేయించిన పట్టా కాపీలను చూపిస్తూ సర్వేను అడ్డుకున్నారు.



అధికారుల వైఖరి: కబ్జాదారుల వాదనలు విని, ‘వారు ధరణిలో ఉన్నారు, మీరు కోర్టుకు వెళ్లండి’ అని ఏడీ రామానుజం గారు సర్వేను నిలిపివేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. రాజకీయ జోక్యం ఆరోపణ ఏడీ రామానుజం గారిని సర్వే నిలిపివేతకు కారణం అడగ్గా, స్థానిక ఎమ్మెల్యే గారు సర్వే చేయవద్దని తన పీఏ ద్వారా కాల్ చేశారని చెప్పడం ఈ వ్యవహారం వెనుక పెద్దల హస్తం ఉందని స్పష్టం చేస్తోంది.

న్యాయవాదిపై దౌర్జన్యం

బాధితుల తరపున వాదిస్తున్న మహిళా న్యాయవాది శ్రీమతి కోమటిరెడ్డి కోటేశ్వరి (ఏస్వాతి) గారిని కూడా కబ్జాదారులు అవమానపరిచారు. న్యాయవాది సత్తి యాదవ్ దురుసుగా మాట్లాడుతూ, ‘నువ్వెవరు నీకెందుకు చెప్పేది’ అని ప్రశ్నించారు. న్యాయవాది గారి కారుకు తమ వాహనాలను అడ్డుపెట్టి, ఆమెను ప్రజల ముందు ఘేరావ్ చేసి అవమానపరిచినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మొత్తం ఘటనపై ఎస్పీ, డీఎస్పీ, నారాయణపేట సీఐ, ఎంఆర్ఓ, ఆర్‌డీఓ, కలెక్టర్ వంటి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా, ఎవ్వరూ చర్యలు తీసుకోని పరిస్థితి ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సర్వే చేయించి, తమ భూమిని తిరిగి ఇప్పించాలని వారు కోరుతున్నారు.



# మహబూబ్‌నగర్‌లో జనసమావేశాలు, ర్యాలీలపై నిలుపుదల

## డిసెంబర్ నెలంతా పోలీస్ యాక్ట్ అమలు




**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలో శాంతి భద్రతలు సమర్థంగా కొనసాగేందుకు డిసెంబర్ 1 నుండి 31 వరకు పోలీస్ యాక్ట్%-%1861 సెక్షన్ 30, 30(ఎ) అమల్లో ఉంటుందని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రకటించారు. ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు రాస్తారోకోలు ర్యాలీలుపబ్లిక్ మీటింగ్స్ / సభలు, పెద్ద ఎత్తున జరిగే సమావేశాలు, ప్రజా కార్యక్రమాలు నిర్వహించడం కఠినంగా నిషేధం అని ఆమె స్పష్టం చేశారు. ఆందోళనలు, ఉద్దేశపూర్వక ఉద్రిక్తత సృష్టించే చర్యలు, ప్రభుత్వ లేదా ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే ప్రయత్నాలు, చట్టవ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల కోసం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# మహబూబ్‌నగర్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు శుభవార్త

## కోచింగ్ కోసం స్టైపెండ్, ట్యూషన్ ఫీజుల భరణం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత కోచింగ్‌తో పాటు ఆర్థిక సహాయం అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పబ్లిక్ సర్వీసులు, పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఈ చర్య చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రకటన ప్రకారం ఎస్సీ విద్యార్థులకు నెలకు రూ. 3,500, ఎస్టీ విద్యార్థులకు నెలకు రూ. 3,000 స్టైపెండ్ అందించబడుతుంది. అదనంగా హాస్టల్‌లో చేరే విద్యార్థులకు రోజుకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌తో పాటు అదనపు భత్యాలు కూడా లభించనున్నాయని తెలిపింది. ఇతర సౌకర్యాలు ఇలా ఉన్నాయి: ఎస్సీ విద్యార్థులకు 5 నెలలపాటు రూ. 3,500, ఎస్టీ విద్యార్థులకు 5 నెలలపాటు రూ. 3,000బాలురకు రూ. 1,000 , బాలికలకు రు. 1,500 అదనపు సౌకర్యం వుంటుంది. అర్హత కలిగిన విద్యార్థులు http://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు సమయంలో ఆదార్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ సర్టిఫికేట్, విద్యా సర్టిఫికేట్లు అప్‌లోడ్ చేయాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం 10 మంది విద్యార్థులకు కోచింగ్ అవకాశం కల్పించబడుతుందని తెలిపింది. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ముస్తాపేట సర్పంచ్ స్థానానికి సీపీఎం అభ్యర్థి సరస్వతి నామినేషన్

**- సీపీఎం నాయకులు లాలప్ప అంజిలయ్య గౌడ్**

**దామరగిద్ద, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):**

దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ స్థానానికి సీపీఎం అభ్యర్థిగా సరస్వతి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నామినేషన్ ప్రక్రియ సజావుగా కొనసాగింది. సీపీఎం నాయకులు లాలప్ప అంజిలయ్య గౌడ్‌లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డ్ నంబర్ స్థానాల కోసం వార్డ్ మెంబర్ అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్ గోవింద్ భీంసేన్ రాజు సిద్ధప్ప, మహేందర్ సాయి తదితరులు మరియు వివిధ వార్డులకు చెందిన అభ్యర్థులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియ చేపడుతున్నాం






## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి నామినేషన్ల నమోదు, తిరస్కరణ, ఉపసంహరణ ప్రక్రియలను సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ఎన్నికల అధికారి రాణి కుమిదిని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పై ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ల ప్రక్రియ ఉపసంహరణ తిరస్కరణలను ఎన్నికల నిబంధనలకు లోబడి మాత్రమే నిర్వహించాలని ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా నామినేషన్ల ప్రక్రియలను అత్యంత పకడ్బందీగా సజావుగా పరిశీలించి, చేపట్టాలని ఉమ్మడి జిల్లాల కలెక్టర్ల వారీగా నామినేషన్ల ప్రక్రియ పై ఆమె ఆరా తీశారు. నాగర్ కర్నూలు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజ్యలక్ష్మి, వ్యయ పరిశీలకులు భీమ్లా నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో నామినేషన్ ప్రక్రియలను అత్యంత సజావుగా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని మొదటి విడతలో సర్పంచ్ల నామినేషన్ల ఎలాంటి తిరస్కరణకు గురి కాలేదని, వార్డు సభ్యులకు సంబంధించి 3357 నామినేషన్లు రాగా అందులో 13 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని, నాగర్ కర్నూలు జిల్లాలో మొదటి విడతలో జరిగే ఎన్నికల్లో ఆరుగ్రామపంచాయతీలకు ఓకే నామినేషన్ నమోదు జరిగాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్ మాట్లాడుతూ. జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసు శాఖ ద్వారా పకడ్బందీ చర్యలు చేపట్టినట్టు సమస్య ఆత్మక ప్రాంతాలలో పటిష్టనిగా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాతపల్లి గ్రామ అభివృద్ధికి నా పూర్తి సహకారం..!

## – గతంలో ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి
## – మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):**
పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామానికి చెందిన ఎనుముల చైతన్య భారతి ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ నుండి దాదాపు 50 మంది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి నిరంజన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా చైతన్య భారతి




మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మాకు ఎటువంటి అభివృద్ధికాని, వ్యక్తిగత పనులు కూడా జరగలేదని అందుకే బిఆర్ఎస్ పార్టీతో అభివృద్ధి సాధ్యం అని నమ్మి పార్టీలో చేరుతున్నామని ఆమె అన్నారు. అదే విధంగా మాజీ మంత్రి మాట్లాడుతూ గతంలో పాతపల్లి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టీ అభివృద్ధి చేశామని నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చినందుకు మీకు అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఐకమత్యంతో గ్రామ సర్పంచిగా చైతన్య భారతిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మీడియా ఇంచార్జి నందిమల్ల అశోక్, ఆవుల రమేష్, చిట్యాల రాము, గ్రామ నాయకులు వెంకటయ్య, గోవిందు, ఎం. నాగేష్, కరుణాకర్, శ్రీనివాసులు, ఆశన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ నామినేషన్లతో దామరగిద్దలో రాజకీయ వేడి

**దామరగిద్ద, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల కేంద్రంలో సర్పంచ్ పదవికి రెండో రోజు సోమవారం నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా సాగింది. ప్రధాన పార్టీలు ఆశావహ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తమ అనుచరులతో కలిసి వచ్చి నామినేషన్ పత్రాలను దాఖలు చేయడంతో మండల కేంద్రం జనసందోహంతో కిటకిటలాడింది. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీకి దిగడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. అభ్యర్థుల వెంట వచ్చిన మద్దతుదారుల నినాదాలతో పరిసర ప్రాంతాలు ఉత్సాహంగా మారాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. నామినేషన్లు దాఖలు చేసిన అనంతరం అభ్యర్థులు మాట్లాడుతూ దామరగిద్ద అభివృద్ధే తమ లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతాం అని తెలిపారు. ఇంకా ఒక రోజు నామినేషన్ల గడువు మిగిలి ఉండటంతో మరికొందరు అభ్యర్థులు రంగంలోకి దిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. దీంతో రానున్న రోజుల్లో దామరగిద్ద రాజకీయ వాతావరణం మరింత ఉత్కంఠగా మారనుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# కొత్త డిసిసి అధ్యక్షుడికి మిథున్ రెడ్డి శుభాకాంక్షలు

## ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతం అవుతుంది అముదాలపాడు మిథున్ రెడ్డి



**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
నారాయణ పేట జిల్లా మరికల్ మండలం తిలేరు గ్రామంలో సోమవారం జిల్లా కొత్త కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులైన ప్రశాంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అముదాలపాడు మిథున్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ కూడా ప్రశాంత్ రెడ్డిని అభినందించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పార్టీ మరింతగా బలోపేతం కావాలని, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీలో చైతన్యం వస్తుందన్న నమ్మకాన్ని ఈ సందర్భంగా పలువురు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, గద్వాల్ జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి తో పాటు స్థానిక గ్రామ నాయకులు పాల్గొన్నారు

# నామినేషన్ దాఖలు చేసిన సర్పంచ్ అభ్యర్థులు



**కొల్లాపూర్ డిసెంబర్ 1 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి మండల కేంద్రం పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు. మల్లేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బిసి మహిళా. పోతుల శారద భర్త పోతుల వెంకటేశ్వర్లు జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య. యంగంపల్లి తాండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జనరల్ ఎస్టి గోపి నాయక్. మల్లేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మదగం శిరీష భర్త మదగం నరసింహ. పెంట్లవెల్లి గ్రామపంచాయతీ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి. మురిపాకుల చిట్టెమ్మ భర్త సురేందర్ గౌడ్. పెంట్లవెల్లి గ్రామపంచాయతీ అభ్యర్థిగా ఇండిపెండెంట్ అభ్యర్థి కోట్ల సురేందర్ నామినేషన్ దాఖలు ఎలక్షన్ అధికారులకు సమర్పించుకున్నారు.

# బాలానగర్‌లో ఎస్ఎస్‌టి చెక్‌పోస్టు పరిశీలించిన సాధారణ పరిశీలకురాలు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బాలానగర్ మండలంలో ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వైలెన్స్ టీం (ఎస్ఎస్టి) చెక్‌పోస్టును ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఎస్ఎస్టి సిబ్బందితో మాట్లాడి, ఎన్నికల నియమావళిని పూర్తిగా పాటిస్తూ వాహనాలు, సరకు రవాణాకు సంబంధించిన వాటిని కఠినంగా పర్యవేక్షించాలన్నారు. అనుమానాస్పద వాహనాలు, నగదు, మద్యం, ప్రలోభకర వస్తువుల రవాణా జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా కొనసాగేందుకు ఎస్ఎస్టీ బృందం 24 గంటలు సిద్ధంగా ఉండాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో కీలక ప్రదేశాల్లో నిఘా మరింత బలపరిచినట్లు అధికారులు తెలిపారు.



# రోడ్డుపై బైఠాయించిన పత్తి రైతులు

### ఆంక్షలు విధిస్తున్న సిసిఐ అధికారులు
### తేమశాతం.. పేరుతో కాటన్ మిల్లర్ల దోపిడి
### వినాయక కాటన్ మిల్లు వద్ద ఘటన

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి సమీపంలోని వినాయక కాటన్ మిల్ వద్ద తేమశాతం పేరుతో పత్తి కొనుగోలుచేయకపోవడంతో పత్తి రైతులు రోడ్డుపై బయటాయించి నిరసనలు తెలిపిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. రైతుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి సీసీఐ అధికారులు తేమ శాతం పేరుతో పత్తి నల్ల బారింది పచ్చ బారింది అని నెపంతో కొనుగోలు చేయడం లేదని పత్తి రైతులు ఆరోపించారు. ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత నేరుగా కాటన్ మిల్లు వద్ద వచ్చిన తర్వాత తేమశాతం పేరుతో పత్తి కొనుగోలు చేయడం ఎంతవరకు సమంజసం అని సుదూర ప్రాంతాల కెళ్ళి వచ్చిన రైతులు ఆవేదన వ్యక్తం పరిచారు. దీంతోపాటు సీసీఐ కొనుగోలు అధికారులు తిరస్కరించడం ద్వారా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ వాళ్లు లబ్ది పొందడం రైతులు మోసం పోవడం జరుగుతుందని ఇది ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రశ్నించారు. కాగా



కాటన్ మిల్ వద్ద అరగంట సేపు ధర్నాతో రాకపోకులకు ఇబ్బందికరంగా మారింది. కాటన్ మిల్ లీజ్ దారుడు వచ్చే పత్తి కొనుగోలు చేస్తా మనడం ద్వారా రైతులు రాస్తారోకో విరమింప చేశారు. కాటన్ మిల్లు యజమానులు సిసిఐ అధికారులు రైతులకు మోసం చేస్తున్న సంబంధిత మార్కెట్ ఉన్నత అధికారులు కానీ కలెక్టర్ స్పందించకపోవడం ఏమిటని పత్తిరైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# రైతులను అప్రమత్తం చెయ్యండి

### -ధాన్యం తడవకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి
### -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 01(ప్రజా జ్యోతి**
వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈనెల 2,3 తేదీలలో వర్షాలు కురిసే అవకాశముందనిరైతులు అప్రమత్తంగా ఉండాలని,జిల్లాలో వరి ధాన్యం,పత్తి తడవకుండా అప్రమత్తంగావ్యవహరించి ముందస్తు ఏర్పాట్లు చేయాలని ప్రస్తుతం జిల్లాలో పంట సాగు చేసిన రైతుల వరి కోతలు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ధాన్యం వర్షానికి తడవకుండా జాగ్రత్త చూడాలని వ్యవసాయ,మార్కెటింగ్,డిఆర్డిఏ పౌరసరఫరాల శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.రెండు రోజుల పాటు జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ రైతులకు అన్ని విధాలా సహకరించాలని,ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాళ్ళను రైతులకు



అందుబాటులో ఉంచాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని,వరి,పత్తి రైతులను అప్రమత్తం చేస్తూ అధికారులు కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.
సమావేశంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్,జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు,పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహారావు,మార్కెటింగ్ శాఖ అధికారి పాల్గొన్నారు.

## రెండో దశ నామినేషన్లపై కలెక్టర్ సమీక్ష పోలింగ్ ఏర్పాట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై తనిఖీలు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సోమవారం దేవరకద్ర మండలంలోని వెంకటాయపల్లి క్లస్టర్‌లో పరిశీలించారు. సర్పంచ్ మరియు వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు సమర్పిస్తున్న వేళ రిటర్నింగ్ అధికారులతో పాటు సహాయక రిటర్నింగ్ అధికారులకు సూచనలు అందించారు. కలెక్టర్ పోలింగ్ బూతుల సంఖ్యను అడిగి తెలుసుకోగా, మొత్తం 10 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. అక్కడ ఓటర్ల కోసం తాగునీరు, విద్యుత్, షెడ్లు, టాయిలెట్ సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని ఆమె ఆదేశించారు.
తరువాత కలెక్టర్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు ఆలస్యం లేకుండా పంపించాలని సూచించారు.
అధికారుల వివరాల ప్రకారం అప్పటి వరకు : 3500 బస్తాల సన్న రకం ధాన్యం కొనుగోలు పూర్తి, 26 మంది రైతుల ఖాతాల్లో చెల్లింపులు జారీ,
దొడ్డ రకం 1600 బస్తాలు నిల్వలో ఉండగా, వాటిని రేపటిలోగా మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ అందుతున్న విషయాన్ని కలెక్టర్ ధృవీకరించారు. నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ ఏర్పాట్లు, రైతులకు మద్దతు ధర అమలు ఇరు రంగాల్లో సమగ్రంగా తనిఖీ చేసిన కలెక్టర్ సూచనలు అధికారులు వెంటనే అమలులో పెట్టనున్నట్లు తెలిపారు.



## విదేశీ విద్య కలలుగనే విద్యార్థులకు శుభవార్త

### : మహబూబ్‌నగర్‌లో ఉచిత ఐ ఈ ఎల్ టి ఎస్ శిక్షణ

మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ ప్రభుత్వ సహకారంతో విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే ఆకాంక్ష కలిగిన విద్యార్థుల కోసం మహబూబ్‌నగర్ జిల్లా స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత ఇంటర్నేషనల్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టమ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. విదేశీ విద్య అవకాశాలకు సిద్ధం కావాలనుకునే విద్యార్థులకు ప్రభుత్వం ఈ శిక్షణను అందిస్తోంది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిజిటల్ లైబ్రరీలలో నిరంతర విద్యాభ్యాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరీక్షా సన్నాహక మార్గదర్శకాలు అందించనున్నట్లు స్టడీ సర్కిల్ అధికారులు ప్రకటించారు. అర్హత కలిగిన గ్రాడ్యుయేషన్ ( ప్రొఫెషనల్ నాన్ ప్రొఫెషనల్ ) ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 21, 2025 వరకు చేపట్టనున్న ఆన్‌లైన్ దరఖాస్తులను నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులు www.tsbpstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని

## గ్రామ పాలన అధికారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా జర్పలావత్ వినయ్..



**కల్వకుర్తి డిసెంబర్01(ప్రజా జ్యోతి):**
నాగర్ కర్నూలు జిల్లా గ్రామ పాలన అధికారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా కల్వకుర్తి డివిజన్ పరిధిలోని రెడ్యాతాండకు చెందిన జర్పులావత్ వినయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జర్పులావత్ వినయ్ ప్రస్తుతం వెల్దండ మండల పరిధిలోని కొట్ర క్లస్టర్ కు గ్రామ పాలన అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. తెలంగాణ గ్రామ పాలన అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ నేతృత్వంలో జరిగిన నాగర్ కర్నూల్ జిల్లా గ్రామ పాలనా ఆవిర్భవ సమావేశంలో తనను జిల్లా ప్రధానకార్యదర్శిగా సభ్యులు ఎన్నుకున్నట్లు జర్పులావత్ వినయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పాలన అధికారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా తనను ఎన్నుకోవడం పట్ల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. తాను గతంలో విద్యార్థి సంఘం నేతగా పనిచేసిన అనుభవంతో గ్రామ పాలన ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి దామరగిద్ద సర్పంచ్ అభ్యర్థిగా భీమయ్య గౌడ్ నామినేషన్



**దామరగిద్ద డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా భీమయ్య గౌడ్ సోమవారం అధికారికంగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు నాయకులు అభిమానులు భారీగా తరలివచ్చి మద్దతు తెలిపారు. నామినేషన్ అనంతరం భీమయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తాగునీరు రోడ్లు పారిశుధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల కోసం నిబద్ధంగా పనిచేస్తానని తెలిపారు. సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి మరింత విస్తరించడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో షీ టీమ్స్ కదం తొక్కాయి..!

### - భయపడొద్దు షీ టీమ్స్ మీ కోసం ఉన్నాయి
### - ఎస్పీ దరావత్ జానకి మహిళలకు సందేశం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలో మహిళలు, బాలికలకు భద్రత కల్పించేందుకు నవంబర్ నెలలో షీ టీమ్స్ విస్తృతంగా పర్యవేక్షణ చేపట్టాయని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, పాఠశాలలు, రద్దీ ప్రదేశాల్లో షీ టీమ్స్ రోజు వారీ నిఘాతో వేధింపుల ఘటనలను అరికడుతున్నాయని పేర్కొన్నారు.
నవంబర్ నెలలో షీ టీమ్స్ చేపట్టిన చర్యలు : మొత్తం వచ్చిన ఫిర్యాదులు : 23, కౌన్సెలింగ్ : 04, ప్రత్యక్షంగా పట్టుబడిన వారు : 17, ఎఫ్ ఐ ఆర్ నమోదైన కేసులు: 02, ఈ పెట్టీ కేసులు: 04, అవగాహన కార్యక్రమాలు: 38, హాట్‌స్పాట్ ప్రాంతాల పర్యవేక్షణలు : 95
ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందిస్తూ, మహిళల భద్రతకు ప్రమాదకరంగా వ్యవహరించిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారని తెలిపారు.
ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ "మహిళలు, బాలికల రక్షణ మా బాధ్యత. షీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉంటాయి. ఏ విద్యార్థినీ, మహిళ వేధింపులకు గురైతే వెంటనే కాల్ చేయాలి" అని స్పష్టం చేశారు.
విద్యాసంస్థల్లో రాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, గుడ్ టచ్ %–% బ్యాడ్ టచ్, డయల్ 100 వినియోగం, సోషల్ మీడియా జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్: 8712659365 లేదా డయల్%–%100 కు సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ భరోసా ఇచ్చారు.



# ఎయిడ్స్ నివారణకై జాగ్రత్తలు ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

పెంచడం అత్యంత ముఖ్యం అని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంలో పేర్కొన్నారు. అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి మరియు ఎయిడ్స్ గురించి ప్రజలలో ఇంకా తగినంత సమాచారం లేకపోవడం వల్ల అ-పార్థాలు పెరిగుతున్నాయని చెప్పారు. రక్త మార్పిడి సమయంలో సరైన జాగ్రత్తలు పాటిస్తే హెచ్ఐవి వ్యాప్తిని అడ్డుకోవచ్చని వివరించారు. ఆసుపత్రులు, రక్త బ్యాంకుల్లో పనిచేసే వైద్య సిబ్బంది తప్పనిసరిగా రక్త నమూనాలను సమగ్రతతో పరీక్షించాలనే సూచనలు ఇచ్చారు. హెచ్ఐవి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యే వ్యక్తులు క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటూ సూచించిన మందులు ఉపయోగిస్తే ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు. హెచ్ఐవి ఉన్నంత మాత్రాన వెంటనే ఎయిడ్స్ వస్తుందని భావించకూడదని, మూడు దశల తరువాత మాత్రమే అది ఎయిడ్స్ దశకు మారుతుందని వివరించారు. సరైన సమయంలో మందులు, పోషకాహారం తీసుకోవడం ద్వారా వ్యాధిపై నియంత్రణ సాధ్యమని అన్నారు.

ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని, బాధితులతో కలిసి జీవించడం, పని చేయడం, చేతులు కలపడం, ఆహారం పంచుకోవడం వల్ల వైరస్ సంక్రమించదని ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. బాధితుల్ని వివక్ష లేకుండా ఆదరించడం, మానసికంగా అండగా ఉండటం సమాజ బాధ్యత అని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో ఎయిడ్స్ నివారణకు వైద్యారోగ్యశాఖ అనేక కార్యక్రమాలు



అమలు చేస్తోందని, పల్లె పంచాయతీల స్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలోని వైద్య సిబ్బందికి కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, నాగర్ కర్నూల్ జర్నల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, డిఎంహెచ్వోఓ డాక్టర్ రవి కుమార్, వైద్యులు మెడికల్ కళాశాల విద్యార్థులు విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, పరిశీలకులు, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణ నుండి స్క్రూటినీ వరకు ప్రతి దశలో పారదర్శకత పాటించాలని, ఎన్నికల ప్రక్రియలో ఏ తప్పిదానికీ తావు ఇవ్వకూడదని సుచించారు. ఎన్నికల సిబ్బంది నియామకం, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, శాంతిభద్రతల ఏర్పాట్లపై జిల్లా వారీగా సమీక్ష సాగింది. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, తొలి దశ నామినేషన్ల స్వీకరణ, పరిశీలన విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఎస్ఎస్‌టీ, ఎంసిసి, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీలు ఇప్పటికే పనిచేస్తున్నాయని చెప్పారు.

ఎన్నికల్లో రాండమైజేషన్ విధానం ద్వారా పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులను కేటాయించినట్లు, డ్యూటీలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు



తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్జర్వర్లను నియమించనున్నట్లు వెల్లడించారు. ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ, ఎఫ్-ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేస్తోన్నట్లు, జిల్లాలో బైండ్ ఓవర్ కేసుల్లో 61 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకటరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ విద్యా వృద్ధికి యెన్నం కార్యాచరణ

### -ఐఐఐటి మంజూరు పై సీఎం అభినందన
### - ప్రాంత అభివృద్ధికి విజన్‌తో పని చేసే అరుదైన నాయకత్వం యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి, ముఖ్యంగా విద్యా రంగ బలోపేతానికి కీలకంగా పనిచేస్తున్న నాయకుల్లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఒకరు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. వెనుకబడిన ప్రాంతాలకు ఉన్నత విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో, యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచనలు, కృషిని పరిగణనలోకి తీసుకొని మహబూబ్‌నగర్ జిల్లాకు ఐఐఐటి (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)కళాశాలను ప్రభుత్వం అధికారికంగా మంజూరు చేసింది.

విద్యే భవిష్యత్తు మార్గదర్శకం అనే నమ్మకంతో, జిల్లాలో మౌలిక సదుపాయాలు, టెక్నికల్ ఎడ్యుకేషన్ అవకాశాలపై యెన్నం శ్రీనివాస్ రెడ్డి అనుసరిస్తున్న దూరదృష్టి, స్పష్టమైన ప్రణాళికలు విద్యార్థుల్లో కొత్త ఆశలు రేపుతున్నాయి. సోమ వారం మక్తల్ పట్టణం లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ



"విద్యా రంగానికి దిశా నిర్దేశం చేస్తూ, ప్రజల అవసరాలను లోతుగా అంచనా వేసే నాయకత్వ గుణాలు కలిగిన యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచనలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మహబూబ్ నగర్ జిల్లాకు ఐఐఐటి కళాశాలను మంజూరు చేయడం జరిగింది. సమాజ అభ్యున్నతిని నిశ్శబ్దంగా, కానీ దృఢంగా ముందుకు తీసుకువెళ్లే ఆయన తీరు - విద్యా అవకాశాల విస్తరణలో స్పష్టమైన మార్గదర్శకంగా నిలుస్తోంది." అని ప్రశంసించారు మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులకు ఇది భవిష్యత్తు మార్గం మాత్రమే కాకుండా, సాంకేతిక రంగంలో వేలాది ఉద్యోగ అవకాశాలకు అడ్డాగా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయ పడుతు న్నారు. స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు - అందరి ఆకాంక్షలను నిజం చేసే నాయకత్వం యెన్నం శ్రీనివాస్ రెడ్డిదేనని పలువురు ప్రశంసిస్తున్నారు.

## ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ నీరజ్ కుమార్

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 01ప్రజా జ్యోతి**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలుపరుస్తున్న కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య అధికారి డా. చింతపట్ల నీరజ్ కుమార్ కు ఉత్తమ వైద్యాధికారిగా జిల్లా కలెక్టర్ బి.సంతోష్ అవార్డును ప్రదానం చేశారు. సోమవారం కలెక్టర్ సమావేశంలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమంలో ఆయనకు అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే రవికుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి,ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

**నాగర్ కర్నూల్:డిసెంబర్ 01ప్రజా జ్యోతి**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ తెలిపారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విటర్,ఇన్‌స్టాగ్రామ్,టెలిగ్రామ్ తదితర ప్లాట్‌ఫాంలపై ప్రత్యేక నిఘా పెట్టామని,రెచ్చగొట్టే,కించపరిచేఅవమానించే పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,రెండు గ్రూపులు/పార్టీల మధ్య వివాదాలు రేపే ప్రయత్నాలుచేస్తే కేసులు నమోదుచేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**కొల్లాపూర్ డిసెంబర్ 1 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం అంజన్న గిరి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ చేరికలు సోమవారం రోజు అంజన గిరి గ్రామానికి చెందిన దూల్య నాయక్, సున్నపుతాండకు చెందిన హరిలాల్ మరియు ఎర్రగట్టు బొల్లారం గ్రామం నుంచి, శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నయవంచ పాలన భరించలేక ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మనస్థాపానికి గురైన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం శుభసూచికం బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు మాట్లాడుతూ, కచ్చితంగా గ్రామ సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుంచి సర్పంచిగా ఎవరు నిలబడ్డ కచ్చితంగా కుల మత వర్గ విభేదాలు లేకుండా గెలిపించుకుని తీరుతామని బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల సమాచార ప్రసారంలో పారదర్శకతకు ప్రాధాన్యం - సాధారణ పరిశీలకురాలు
### మీడియా సెంటర్ పనితీరును సమీక్షించిన కాత్యాయనీ దేవి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమాచార ప్రసారాన్ని వేగవంతం చేసి పారదర్శకంగా అందించాలన్న దృష్ట్యా, మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయనీ దేవి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్ కార్యకలాపాలు, సమాచార సేకరణ, పంపిణీ విధానాలను ఆమె పరిశీలించారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికలకు సంబంధించిన సమాచారం సమయానికి చేరేలా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మీడియా లో ప్రతి రోజు ప్రచురితమవుతున్న వార్తలను జాగ్రత్తగా పరిశీలించి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను గుర్తించి వెంటనే అధికారులకు తెలియజేయాలని ఆమె సూచించారు. ఎన్నికల సమయంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైందని, నిజ నిర్ధారణతో ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయడం అత్యవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీడియా నోడల్ అధికారి మరియు జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఐక్యత అవసరం

**– కాంగ్రెస్ మండలాధ్యక్షులకు డీసీసీ అధ్యక్షుల పిలుపు**
**– ఒక్క అభ్యర్థితో పోటీ పార్టీ బలం పెంచే దిశగా వ్యూహం**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్ నగర్ జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులకు అత్యవసర సూచనలు ఇస్తూ, పార్టీ ఐక్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అగంపల్లి సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. ఎమ్మెల్యేల నాయకత్వం, స్థానిక నాయకుల మార్గదర్శకత్వం మరియు సీనియర్ కాంగ్రెస్ నేతల సూచనలను పరిగణనలోకి తీసుకుని, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ తరపున ఒక్క అభ్యర్థి మాత్రమే పోటీ చేసే విధంగా కృషి చేయాలని మండలాధ్యక్షులకు ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో విభేదాలు కాకుండా, సమిష్టి నిర్ణయం తీసుకొని పార్టీ బలం పెంచే దిశగా పని చేయాలని, ప్రజల సమక్షంలో పార్టీ బలహీనపడే పరిస్థితులు రానీయకూడదని ఆయన హెచ్చరించారు. "ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆలోచన, సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నేతలంతా కలిసి పనిచేయాలి. పార్టీ తరపున పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం ప్రారంభమవుతుంది" అని సంజీవ్ ముదిరాజ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.



మండలాధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు పార్టీ నిర్ణయానికి అనుగుణంగా పనిచేస్తే రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ కాంగ్రెస్ బలమైన రాజకీయ శక్తిగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# భగవద్గీత జయంతోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**– సనాతన విలువలు సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తాయి : కార్యక్రమంలో నేతల సందేశం**

మహబూబ్ నగర్ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం ఏనుగొండలోని ఓం కన్వెన్షన్‌లో నిర్వహించిన 5,162వ భగవద్గీత జయంతోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. సనాతన ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో, సనాతన ధర్మ ప్రచారకులు ముత్యాల తిరుపతి రెడ్డి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి హాజరై ఆశీర్వచనం అందించారు. ప్రధాన ప్రవచన కర్తగా డా. మర్రి కృష్ణారెడ్డి పాల్గొని భగవద్గీతలోని సారాంశం, సమాజ నిర్మాణంలో దాని ప్రాముఖ్యతపై విశదీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అగంపల్లి సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆముదాలపాడు మిథున్ రెడ్డి పాల్గొని, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



"భగవద్గీత బోధనలు సమాజానికి ధర్మం, నిర్వాహకత, సహనం, నైతిక విలువలను నేర్పుతాయి. ఇటువంటి కార్యక్రమాలు తరతరాలకు మార్గదర్శకాలు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మద్దిమడుగు బ్రహ్మోత్సవాలు



పల్లకిలో వస్తున్న అంజన్న స్వామి



**నాగర్ కర్నూల్ డిసెంబరు 1 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)**
నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం మద్దిమడుగు ఆలయంలో సోమవారం రెండో రోజు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంజనేయస్వామిని భక్తుల నడుమ పల్లకిలో ఆలయానికి తీసుకొచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మద్దిమడుగు ఆలయం విద్యుత్ అలంకరణతో ముస్తాబయింది. కాగా రెండవ తేదీ నాడు శివపార్వతుల కళ్యాణం మూడో తేదీనాడు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ ఈవో రంగాచార్యులు ఆలయ అర్చకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రంగాచార్యులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద భక్తుల సౌకర్యం నిమిత్తం అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజనంతో పోటెత్తింది. దీంతో ఆలయం వద్ద శోభ సంతరించుకుంది

# ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ పూర్తి

**అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ ఎం. డి. షర్ఫోద్దీన్**

**నాగర్ కర్నూల్ డిసెంబరు 1 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పూర్వ ప్రాథమిక విద్య లో భాగంగా మన జిల్లాలో 23 పూర్వ ప్రాథమిక పాఠశాలలను తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఐదు రోజులు ఇన్స్ట్రక్టర్ కు మరియు ఒక రోజు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్కర్నూల్ నందు ఇవ్వడం జరిగింది. చివరి రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మొదలుపెట్టిన పూర్వ ప్రాథమిక విద్య పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయుల నియామకం ఆయాల నియామకం చేయడం జరిగింది సంబంధిత ఇన్స్ట్రాక్టర్కు శిక్షణ ఇవ్వడం జరిగింది పర్యవేక్షణలో భాగంగా ప్రధానోపాధ్యాయులకు మీకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో చెప్పిన విషయాలను పాఠశాలకు వెళ్లినంత తర్వాత తూచా తప్పకుండా పాటిస్తూ ప్రధానోపాధ్యాయులుగా మీరు పర్యవేక్షణ చేస్తూ ఏవైనా లోపాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయురాలికి చెప్పవలసిన అవసరం ఉంది. పూర్వ ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి అందర్నీ సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయులను పర్యవేక్షణ చేయవలసిన బాధ్యత మీపై ఉంది అని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ లక్ష్మీనరసింహారావు రాజేందర్ రెడ్డి మరియు కృష్ణ ప్రసాద్ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# కుడికిల్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి బి దాస్




**కొల్లాపూర్ డిసెంబరు 1 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండలం కుడికిళ్ల గ్రామంలో రైతు వేదిక ఆవరణలో నామినేషన్ దాఖలు చేసిన బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బి. దాస్. వారితోపాటు కొల్లాపూర్ భోజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య పోతగంటి శివలింగం పోతుగంటి విధాత ఎలక్షన్ అధికారులు ఉన్నారు.

# రెండో రోజూ పోటెత్తిన నామినేషన్లు దామరగిద్ద మండలంలో 152 దాఖలు

**– మండల అభివృద్ధి అధికారి సాయి లక్ష్మి**



**దామరగిద్ద, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల పరిధిలోని వివిధ క్లస్టర్లలో సర్పంచ్ వార్డ్ మెంబర్ స్థానాలకు రెండో రోజు నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా మొత్తం 152 నామినేషన్లు దాఖలైనట్లు మండల అభివృద్ధి అధికారి సాయి లక్ష్మి తెలిపారు. సర్పంచ్ స్థానాలకు 56 వార్డ్ మెంబర్ స్థానాలకు 96 నామినేషన్లు అందినట్లు అధికారులు వెల్లడించారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో పోటీకి ముందుకు రావడంతో మండల కేంద్రంలో ఎన్నికల సందడి నెలకొంది. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో ప్రక్రియ పూర్తి స్థాయిలో శాంతియుతంగా కొనసాగింది. రాబోయే రోజుల్లో మరింత అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# మొల చింతలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మేకల వరలక్ష్మి

**కొల్లాపూర్ డిసెంబర్ 1 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామ రైతు వేదిక ఆవరణలో నామినేషన్ దాఖలు మొల చింతలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మేకల వరలక్ష్మి మొల చింతలపల్లి గ్రామంలో
బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మేకల వరలక్ష్మి సోమవారం ఎల్లూరు గ్రామ రైతు వేదిక ఆవరణలో ఎలక్షన్ అధికారులకు నామినేషన్ దాఖలు సమర్పించారు. వారితో పాటు శీను నాగరాజు ఎలక్షన్ అధికారులు ఉన్నారు.

